మన రాష్ట్రం మన పత్రిక


# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 25.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 120 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



ఆదిలాబాద్ రైతు నిరసనసభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కుచులాపూర్ రైతు జనార్దన్ ఆత్మీయ ఆలింగనం



ఆదిలాబాద్‌లోని రాంలీలామైదానంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు నిరసన సభకు వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన రైతులు

రైతుగర్జన

# హామీల ఎగవేతపై నిలదీతే

## తెలంగాణ ఉద్యమం తరహాలో కొట్లాడుదాం.. రైతుల కోసం జైలుకైనా పోతం: కేటీఆర్

### ఒట్లేసిండు.. మాఫీ చెయ్యలే

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని ఒక్కో జిల్లాల ఒక్కొక్క దేవుడి మీద రేవంత్‌రెడ్డి ఒట్టేసిండు. బాసర సరస్వతి మీద కూడా ఒట్టేసిండు ఆ రుణమాఫీ ఇప్పటికీ పూర్తికాలె. సగం చేసి చేతులు దులుపుకున్నడు. రైతుభరోసానైతే ఇచ్చిందే లేదు. సీఎం ఒక మాట, మంత్రులు మరో మాట చెప్తున్నరు. రుణమాఫీని పక్కదోవ పట్టించేందుకు హైడ్రా పేరుతో పేదల భవనాలను కూలుస్తున్నరు. ఇసొంటి ప్రభుత్వం మాకొద్దు.

- జనార్దన్, రైతు, కుచులాపూర్(తలమడుగు)

రైతులోకం గర్జించింది. హామీల ఎగవేతపై, పథకాల ఎత్తివేతపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆదిలాబాద్ జిల్లాలో గురువారం జరిగిన రైతు నిరసన సభ కాంగ్రెస్ సర్కార్‌పై యుద్ధ ప్రకటనలా కనిపించింది. వేలాదిగా తరలివచ్చిన రైతులు ప్రభుత్వ తీరుపై రణభేరి మోగించారు. రైతుల్లోని ఆగ్రహం వారి మాటల్లో వ్యక్తమైంది. కేటీఆర్ సైతం చప్పట్లు కొడుతూ వారి ప్రసంగాలకు ప్రతిస్పందించారు.

### ఆదిలాబాద్ నుంచే అగ్గి రాజుకుంటున్నది

- కాంగ్రెస్ హామీల మోసంపై రైతు మర్లబడాలె.. కల్లాల నుంచే నిలదీతలు మొదలు కావాలె
- బోనస్ బోగస్ అయ్యింది, రైతు చిత్తయ్యిండు.. మహిళ, యువత, అందరూ దగా పడ్డరు
- మాపై కేసులు పెట్టుడు కాదు.. ప్రజలు చీటింగ్ కేసులు పెడితే కాంగ్రెస్‌లో ఒక్కరూ మిగలరు
- కాంగ్రెస్, బీజేపీ రెండూ తోడు దొంగలు.. గుజరాత్‌లో ఇచ్చినట్టే పత్తికి 8,800 ఇవ్వాలె
- అదానీ ఫ్రాడ్ అని రాహుల్‌గాంధీ అంటుంటే, దోస్త్ మేరా అని రేవంత్ చెప్పుకుంటున్నడు
- బాబు, వైఎస్‌తోనే పోరాడినం.. చిట్టినాయుడో లెక్కా? : ఆదిలాబాద్ సభలో కేటీఆర్

నల్లగొండ జిల్లా రామన్నపేటలో అదానీ సిమెంటు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా స్థానికులు ఆందోళన చేపట్టారు. బెల్లంపల్లిలో ఓరియంట్ సిమెంటు పరిశ్రమను, ఆదిలాబాద్ సిమెంటు పరిశ్రమను అదానీకి కట్టబెట్టడానికి కాంగ్రెస్ సర్కార్ చర్యలు మొదలు పెట్టింది. మనం చూసుకుంటూ ఉంటే.. సింగరేణిని అదానీకి అప్పచెప్తది.

కాంగ్రెస్‌పై పోరాటం ఇప్పుడే మొదలైంది. ఇంకో నాలుగు రోజులు అయితే సంవత్సరం నిండుతుంది. సంవత్సరీకం పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బుద్ధి వచ్చేంతవరకు విడిచిపెట్టే ప్రసక్తే లేదు. పోరాటం కొనసాగిస్తం. - కేటీఆర్

ఆదిలాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): ప్రజా సమస్యలపై ఎలా కొట్లాడాలో ఆదిలాబాద్ రైతు పోరుబాట తోవ చూపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. వరి కోతలు ప్రారంభమయ్యాయని, రేవంత్‌రెడ్డి వరికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పినా రాలేదని, పత్తి రైతు చిత్తయ్యాడని, రైతు భరోసా రాలేదని, రుణమాఫీ కాలేదని విమర్శించారు. క్వింటాలు పత్తికి రూ.8,800 ఇవ్వకపోతే గులాబీ కండువా వేసుకుని పోయి అధికారులను ప్రశ్నించాలని, బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి అని కాకుండా భారత రైతు సమితి అనే విధంగా కొట్లాడదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రైతు కుటుంబాలు రోడ్డెక్కి పోలీసుల చేతిలో దెబ్బలు తినే దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో గురువారం రైతు సమస్యలపై 3వ పేజీలో

# ‘బిగ్ బ్రదర్స్’ను కలవండి

- భూ యజమానిపై కబ్జాదారులతో కలిసి పోలీసుల దౌర్జన్యం
- కోర్టు ఆర్డర్‌ను సైతం బేఖాతరు చేస్తూ యజమాని అడ్డగింత
- బాధితులు సీపీ సుధీర్‌బాబును కలిసినా ఫలితం శూన్యం
- బిగ్ బ్రదర్స్‌ను, మైనంపల్లిని వెళ్లి కలవాలంటూ హుకుం
- రాచకొండ పోలీసుల వైఖరిపై బాధితుడి మండిపాటు



మౌలాలిలో కబ్జాకు గురైన వివాదాస్పద భూమిలోని గోడౌన్

మేడ్చల్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): కోర్టు వివాదంలో ఉన్న దాదాపు 20 ఎకరాల తమ భూమిని కబ్జాదారులతో కలిసి పోలీసులు బలవంతంగా లాగేసుకున్నారంటూ ఓ బాధితుడు ఆరోపించారు. కబ్జాదారులు, వారికి సహకరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబును కలిసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కోర్టు ఆర్డర్ ఉంది కాబట్టి తామేమీ చేయలేమని, సమస్య పరిష్కారం కోసం ‘బిగ్ బ్రదర్స్’ను, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కలవాలని సూచించారని పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో సంచలనమైంది. బాధితుడు రాకేశ్‌రెడ్డి 7వ పేజీలో



గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని జాతీయరహదారిపై పిల్లలతో కలిసి ధర్నా చేస్తున్న పదోబెటాలియన్ సిబ్బంది భార్యలు

# పోలీసులా? కూలీలా?

- మా భర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నరు
- వారు నెలకోసారి ఇంటికి వస్తే ఎలా?
- కానిస్టేబుళ్ల భార్యల ఆగ్రహం.. ఆందోళన
- ఒకే పోలీస్ విధానం కోసం నినాదాలు

పోలీస్ బెటాలియన్ కుటుంబాల డిమాండ్

రాజన్న సిరిసిల్ల/ హాజీపూర్/ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ) : ‘పోలీసులా.. లేక కూలీలా? పండుగలేదు. పబ్బంలేదు. రోగమొచ్చినా సెలవివ్వరు.. మా భర్తలు నెలకోసారి ఇంటికి వస్తే ఎలా.. వాళ్లతో వెట్టిచాకిరి చేయిస్తారా..’ అంటూ బెటాలియన్‌కు చెందిన పోలీస్ కుటుంబాలు రోడ్డెక్కాయి. బెటాలియన్ పైస్థాయి అధికారులకు సేవలు చేయించుకోవడంపై మండిపడ్డాయి. టీజీ ఎస్పీ డౌన్ డౌన్.. అంటూ నినాదాలు చేశాయి. గురువారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలోని 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ ఎదుట రహదారిపై కానిస్టేబుళ్ల భార్యలు తమ పిల్లలతో కలిసి ధర్నాకు దిగారు. సిరిసిల్ల పట్టణ శివారులోని సర్దాపూర్‌కు చెందిన 17వ బెటాలియన్ పోలీసు కుటుంబాలు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని పదోపటాలం సిబ్బంది భార్యలు.. చిన్నారులు, కుటుంబసభ్యులతో కలిసి జాతీయరహదారి-44పై 5వ పేజీలో

# పైసలు పిండండి!

## సర్కారుకు రాబడి పెంచండి!

- ఆదాయాన్నిచ్చే శాఖలకు సీఎం రేవంత్ ఆదేశం
- హెచ్‌వోడీలతో ఒంటరిగా ప్రత్యేక సమావేశాలు
- అంచనాల కన్నా ఆదాయం పడిపోతున్నదని ఆందోళన
- నిరుటితో పోల్చితే రూ.12 వేల కోట్లు తగ్గిన రాబడి
- ఆదాయం పెంపు ప్రతిపాదనలు ఇవ్వాలని ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): సర్కారు ఆదాయం తగ్గుతున్నది.. ఖర్చులు పెరుగుతున్నయ్.. పథకాలు నడిపే పరిస్థితి కానరావడం లేదు.. ఈ దశలో ధరలు పెంచుడు..



పైసలు పిండుడు ఎలా? ప్రణాళికలు సిద్ధం చేయండి.. అని సీఎం రేవంత్‌రెడ్డి అధికాదాయాన్ని ఇచ్చే శాఖల అధిపతులకు ఆదేశాలిచ్చినట్టు సమాచారం. ఈ మేరకు ఆయా శాఖల హెచ్‌వోడీలతో గురువారం ప్రత్యేకంగా సమావేశమైనట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. సీఎస్ సహా ఇతర అధికారులెవరూ లేకుండానే ఒంటరిగా ఒక్కో హెచ్‌వోడీతో అర గంటకుపైగా మాట్లాడినట్టు తెలిసింది. అంచనాల కన్నా ఆదాయం తక్కువగా వస్తున్నదని, సంక్షేమ పథకాలు కూడా నడిపే పరిస్థితి లేదని, ఇలాగే కొనసాగితే ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించినట్టు తెలిసింది. ఎలాగైనా రాబడిని పెంచాల్సిందేనని, ఏ విధంగా 6వ పేజీలో

# విద్యుత్తు చార్జీల పెంపు దుర్మార్గం

## ప్రజలపై భారానికే సర్కార్ ప్రతిపాదనలు

- రాష్ట్రం మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుంది
- ఎన్ని అవరోధాలున్నా కేసీఆర్ చార్జీలు పెంచలేదు
- ఈఆర్‌సీ ఎదుట మాజీ మంత్రి వేముల వాదనలు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 24: విద్యుత్తు చార్జీల పెంపుతో ప్రజలపై పెనుభారం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. చార్జీల పెంపు ప్రతిపాదనలు ఆశ్చర్యకరంగా, అర్థరహితంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలపై నిజామాబాద్‌లో రాష్ట్ర విద్యుత్తు



నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) గురువారం నిర్వహించిన బహిరంగ విచారణలో ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అనేక అభ్యంతరాలు లేవనెత్తారు. వివిధ కారణాలు చెప్పి రూ.18,500 కోట్ల భారాన్ని మోపేందుకు ప్రభుత్వ విద్యుత్తు డిస్కంలు సిద్ధమయ్యాయని, వాటిని తిరస్కరించాలని ఈఆర్‌సీకి విజ్ఞప్తి చేశారు. ప్రజలపై భారం పడేలా ప్రభుత్వ కంపెనీలు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. ఇండ్లకు వాడుకునే కరెంట్ నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ప్రస్తుతమున్న రూ.10 ఫిక్స్‌డ్ చార్జీని రూ.50కి పెంచాలని డిస్కంలు కోరడం సరికాదని అన్నారు. విద్యుత్తు వినియోగం చాలా పెరిగిపోయిందని, ఎండాకాలంలో 300 యూనిట్ల వాడకం సాధారణమైందని తెలిపారు. చార్జీల పెంపు ప్రజలకు పెనుభారంగా మారుతుందని, మధ్యతరగతి వర్గాలపై ప్రతి నెలా వేల రూపాయల భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు సంబంధించిన డిస్కంలు కూడా చేసిన 5వ పేజీలో

# సంచుల్లేవు.. కాంటాల్లేవు!



- ధాన్యం కొనుగోళ్లు నత్తనడక.. 20 రోజుల్లో కొన్నది 1500 టన్నులే
- సర్కారు హడావుడే తప్ప వానొస్తే కప్పేందుకు టార్పాలిన్లూ కరువే
- సంచులు, టార్పాలిన్లు, పరికరాలకు టెండర్లు.. వచ్చే నెలలోనే పూర్తి
- మిల్లర్లతో కుదరని ఒప్పందం.. నేటి వరకు 2539 కేంద్రాలే ప్రారంభం

సౌకర్యాల కల్పనలో పౌరసరఫరాల సంస్థ విఫలం

హైదరాబాద్, అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పౌరసరఫరాల సంస్థ ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కొనుగోలుకు అవసరమైన వస్తువుల కోసం మార్కెటింగ్ శాఖ ద్వారా ఇప్పుడు టెండర్లు పిలవడం గమనార్హం. హాకా సంస్థ సుమారు 90వేల టార్పాలిన్ల కొనుగోలుకు ఈ నెల 22న టెండర్లు పిలిచింది. ఇక ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, తేమ కొలిచే యంత్రాలు, సన్న గింజలను కొలిచే కాలిపర్స్ పరికరాల కొనుగోలుకు ఆగ్రోస్ ఈ నెల 10న టెండర్లు 6వ పేజీలో

# రైతును బలిగొన్న రుణమాఫీ కొర్రీ




- బ్యాంకు చుట్టూ తిరిగి వేసారిన మహేందర్
- పంట కోసం చేసిన అప్పులతో ఆందోళన
- సిద్దిపేట జిల్లాలో రైతు బలవన్మరణం

కొమురవెల్లి, అక్టోబర్ 24 : వ్యవసాయానికి తీసుకున్న అప్పులు తీరక పోవడంతోపాటు పంట రుణం మాఫీ కాకపోవడంతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లాలో చోటుచేసుకున్నది. కొమురవెల్లి మండలం మర్రిముచ్చాలకు చెందిన రైతు వంగ మహేందర్ రెడ్డి(56) ఏడాది క్రితం కొమురవెల్లిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో 1.80 లక్షల పంట రుణం తీసుకున్నాడు. అది కాస్త వడ్డీతో 2 లక్షల వెయ్యి రూపాయలకు చేరింది. మూడు విడతల్లో ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ జాబితాలో తన పేరు లేకపోవడంతో మహేందర్‌రెడ్డి బ్యాంకు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరిగాడు. రూ.2 లక్షలకు మరో వెయ్యి రూపాయలు ఎక్కువగా ఉందని, ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పుడు అవుతుందని వ్యవసాయ అధికారులు సమాధానమిచ్చారు. దీంతో కొన్ని రోజులుగా దిగులుగా 6వ పేజీలో

# ‘స్థానికం’లో బీసీ కోటాకు పాతర!

- 42శాతం కాదు.. ఉన్నవాటినే ఎగరగొట్టేందుకు ఎత్తులు
- జీవో 29తో ఉద్యోగాల్లో.. ఇప్పుడు పొలిటికల్ అవకాశాల్లో
- సుప్రీం ఆదేశాలకు తిలోదకాల దిశగా సర్కార్ అడుగులు
- వ్యూహాత్మకంగానే బీసీ కమిషన్‌కు బాధ్యతలు
- కోర్టు వివాదాలు తప్పవంటూ న్యాయకోవిదుల హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలతో అన్ని వర్గాలకు అరచేతిలో వైకుంఠం చూపినట్టుగా కాంగ్రెస్ బీసీలకు కూడా ఆశలు చూపింది. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ నమ్మబలికింది. కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ కూడా ప్రకటించింది. కానీ అధికారం దక్కించుకున్న తర్వాత అన్ని డిక్లరేషన్ల లాగానే బీసీ డిక్లరేషన్ అడ్రస్ కూడా గల్లంతయింది. హామీని నెరవేర్చడంలో చిత్తశుద్ధి చూపకుండా ఉన్న రిజర్వేషన్లకే కోత పెట్టేందుకు కాంగ్రెస్ సర్కారు కుట్రలు పన్నింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 7వ పేజీలో



# సొంత ఖాతాలోకి ఐసెట్ నిధులు?

- కన్వీనర్ పర్సనల్ అకౌంట్‌లోకి రూ.29 లక్షలు!
- అక్కడి నుంచి విత్ డ్రా చేసుకున్నట్టు ఆరోపణలు
- బిల్లులు లేకుండానే మరో 12 లక్షలు విత్‌డ్రా?
- దుర్వినియోగంపై విచారణకు విద్యార్థుల డిమాండ్

వరంగల్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఐసెట్ పరీక్షల నిర్వహణ నిధుల్లో గోల్‌మాల్ జరిగింది. పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వం ఇచ్చిన నిధులు దుర్వినియోగమయ్యాయి. కన్వీనర్ సొంత అకౌంట్‌లోకి నిధులను మళ్లించి ఆ తర్వాత ఖర్చు చేశారు. దీంతో ఐసెట్ నిర్వహణ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలో వివిధ వృత్తి విద్యా కోర్సుల ప్రవేశాల కోసం పరీక్ష(సెట్)లను నిర్వహిస్తారు. ఒక్కో పరీక్షను ఒక్కో యూనివర్సిటీకి అప్పగించి ప్రత్యేకంగా కన్వీనర్‌ను నియమిస్తారు. ఐసెట్ పరీక్షల నిర్వహణ కొన్నేండ్లుగా కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలోనే జరుగుతున్నది. కామర్స్ డిపార్టుమెంట్‌లోని ప్రొఫెసర్ నరసింహాచారి కన్వీనర్‌గా ఉన్నారు. ఐసెట్-2024 నిర్వహణ 7వ పేజీలో